# Mamidakulu Lyrics

Song by Bullet Bandi Laxman | Telugu

---

తోట మాలి దిగి కోటలోవాలాడి
అల్లుడై వచ్చేనమ్మో
హారతి ఇయ్యమ్మోహారతి ఇయ్యమ్మోఅశ్వమేధాదిగనియ్యరమ్మో
ఎంతలోచేందోల్లోగొడుగు వత్తురోలోమా రాజకుమారునికి
పూలు వరుమండల్లోపూలు వరుమండల్లోకందిపోకుండ ముత్యు పాదానికి
ఏ జన్మ రుణమున్నదోమన ఇంటి వారానికి
తన చేతులంటేనమ్మోఆమె పాదాల వారాణికి

నా మేడలు నా నీడలు నిన్ను భయపెడుతామంటే
వట్టి చేతులతోవస్తానమ్మ నన్ను పెళ్లి చేసుకుంటానంటే
నా బాధలు నా గుసగుసలు నువ్వెందుకడతావయ్యో
ఆ భగవంతుడు నిన్నెపుడు చల్లంగా చూడాలయ్యో
నా తోటలోమాలి బిడ్డ నా కోటకి రానివంటా
ఆ కోట నాకెందుకంటా ఉన్నంతలోనేను ఉంటా
కొండంత నేనున్న నీ మనసు అదాన చిన్నంగా కానరానా
ఆ మామిడాకుల మీదన ఆన పచ్చ తోరణాలైతాయెజనా
ఆ వరి పైరు మీదన ఆన అవి అక్షింతలై అయ్యేనా
ఆ పత్తి పంటల మీదన ఆన పట్టు చీరలై వస్తాయెజనా
ఆ పసుపు కొమ్ముల మీదన ఆన అవి నలుగై నన్నంటెనా

ఆ ఆ ఆ
ఆ ఆ ఆ

ఏడుల్ల పేరున్న పిలగాడు నా ఏలు ఎట్టా వదతాడయ్యో
నన్ను ఎట్లేలుకుంటాడయ్యో
ఏడేడు జన్మల ప్రేమే గుండెల్లోనిండా నింపుకున్న
నీతోఏడడుగులేస్తానమ్మా
నీ కళ్ళు మూసుకున్నాయా నన్ను ప్రేమిస్తున్నామ
మది కళ్ళు తెరుసుకున్నాయే నిన్నే పూజిస్తున్నాను
నిన్ను కన్నోళ్ళు కన్నీళ్లు వెళతారేమోపేదింటి పిల్లనంటే
పేదరికమన్నది నీ ఒంటికేది నీ మనసుకేదున్నదే
నా యావదస్తంతా నీ కాలి కిందున్న ధూళికి సరితూగునా
ఆ మామిడాకుల మీదన ఆన పచ్చ తోరణాలైతాయెజనా
ఆ వరి పైరు మీదన ఆన అవి అక్షింతలై అయ్యేనా
ఆ పత్తి పంటల మీదన ఆన పట్టు చీరలై వస్తాయెజనా
ఆ పసుపు కొమ్ముల మీదన ఆన అవి నలుగై నన్నంటెనా

నా ఇంటిలోన వాళ్ళ కంటే నా మాటంటే ఉగౌరవం
చిన్నబోయ్యని గౌరవం
నా జన్మకే అర్థమౌతామంది నీ గుండెల్లోనాగవరం
నీ ప్రేమ పంజరంలోపామరం
చచ్చిపోయేంత ప్రేమను అంటే చెప్పలేను నేను ఎందుకంటే

నచ్చుతున్నదే నాకూ నేనంటే ఎందుకోనువ్మ పక్కనంటే
ఎన్నాళ్ళ నా ఎదురుసుమ్పులని ఎన్నేళ్ళై కురిసేనమ్మో
కొన్నాళ్ళు నిన్ను నేను దాచుకొని ఆడదానినైవోతినయ్యో
నీ గుణము గిన్నంత నా మొండితనమంత తలవంచుతా పందిరిలో
ఆ మామిడాకుల మీదన ఆన పచ్చ తోరణాలైతాయెజనా
ఆ వరి పైరు మీదన ఆన అవి అక్షింతలై అయ్యేనా
ఆ పసుపు కొమ్ముల మీదన ఆన అవి నలుగై నన్నంటనా
పత్తి పంటల మీదన ఆన పట్టు చీరలై నేను కట్టనా